# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శుక్రవారం | 23 | జూన్ | 2023 | పేజీలు : 9


### తెలంగాణ ఏర్పాటులో అమరవీరుల ప్రాణత్యాగాలదే ముఖ్య భూమిక




2 లో

## కాంగ్రెస్‌లో చేరడమంటే
# బిఆర్ఎస్‌కు సహకరించినట్లే

- బిఆర్ఎస్ నాయకుల కంటే కాంగ్రెస్ పైనే కెసిఆర్‌కు నమ్మకం
- ప్రచారం కోసం వెయ్యి కోట్ల ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తారా?
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధిపై పరేడ్ మైదానంలో బహిరంగ చర్చకు సిద్ధమా?
- కెసిఆర్‌కు తొమ్మిదేళ్లుగా అమరవీరుల కుటుంబాలు గుర్తుకురాలేదా..?
- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్



కరీంనగర్ బ్యూరో, జూన్ 22 (మనం న్యూస్): కాంగ్రెస్‌లో చేరడమంటే బిఆర్ఎస్‌కు సహకరించినట్లేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కు బీఆర్ఎస్ నాయకుల కంటే కాంగ్రెస్ పైనే ఎక్కువ నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని నడిపిస్తోందే కేసీఆర్ అని, 30 స్థానాల్లో ఆ పార్టీకి డబ్బులు పంపిణీ చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ నుండి ఎవరు గెలిచినా మళ్లీ వెళ్లేది బీఆర్ఎస్ లోకేనని చెప్పారు. మహా జనసంపర్క్ అభియాన్‌లో భాగంగా ఆయన గురువారం కరీంనగర్ లోని చైతన్యపురి, జ్యోతినగర్ కాలనీల్లో ఇంటింటికీ బిజెపి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి పేరుపేరునా పలకరిస్తూ నరేంద్రమోదీ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలు, చేపట్టిన అభివృద్ధి, మిగతా 2లో..

## ఉద్యమ ద్రోహితో అమరవీరుల స్థూపం ప్రారంభిస్తారా..?

### అమరవీరుల ఆత్మలు ఘోషిస్తాయి

### ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

2 లో



## ఆనాటి ఉద్యమ ఫలితమే నేటి తెలంగాణ

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల జూన్ 22 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం అమర వీరుల కుటుంబాలకు అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్థానిక స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిషత్తు ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి తొలి, మలి దశల్లో ఎంతో మంది అమరులైనారని, ఆనాటి ఉద్యమ ఫలితమే ఈ నాటి తెలంగాణ రాష్ట్ర మని అన్నారు. రాష్ట్రంలోని తలసరి ఆదాయం దేశంలోనే నెంబర్ వన్ గా ఉందని, తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలుపరుస్తున్నదని అన్నారు. విద్య, వైద్యం, సాగునీరు, మిషన్ భగీరథ, ఉచిత విద్యుత్తు, హరితహారం వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వివరించారు. శాసన మండలి సభ్యులు ఎల్.రమణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవడం జరిగిందని, ఆనాటి పోరాటాలను ఆయన గుర్తుచేశారు.జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం అమర వీరులను స్మరించుకోవడం జరుగుతున్నదని, అమరులకు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఘనంగా నివాళులు అర్పిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ భాస్కర్, అదనపు కలెక్టర్లు మంద మకరంద, బి.ఎస్.లత, జెడ్పీ సీఈఓ రామానుజ చారి, జెడ్పీటీసీ లు,



అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవే లక్ష్యంగా పని చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడి

### బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి శ్రీనివాస్



చిగురుమామిడి ,జూన్22( మనంన్యూస్) సేవే లక్ష్యంగా పని చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడి అనేక సంక్షేమ కార్యక్రమాలు,పథకాలను అమలు చేస్తున్నారని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పైడిపెల్లీ శ్రీనివాస్ అన్నారు.శుక్రవారంమహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామ 166,167 బూత్ లలో 'గడప గడప'కు నరేంద్ర మోడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ శక్తి కేంద్ర ఇంఛార్జి కంది శంకర్,బీజేపీ నాయకులు,మాజీ సర్పంచ్ వంగర మల్లేశం,ఉపసర్పంచ్ మట్ట శ్రీనివాస్ రెడ్డి,కిసాన్ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి వడియల రవీందర్ రెడ్డి,బూత్ అధ్యక్షులు గుల్ల సంపత్, మాడిశెట్టి కిరణ్,బుర్ర గంగయ్య, బింగీ రాజలింగం,గుల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ ద్రోహితో అమరవీరుల స్థూపం ప్రారంభిస్తారా..?

హుజురాబాద్ రూరల్, జూన్ 22 (మనం న్యూస్): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో మానుకోటలో ఉద్యమకారులపై రాళ్లు రువ్విన ఉద్యమ ద్రోహి కౌశిక్ రెడ్డితో అమరవీరుల స్థూపం ప్రారంభించడం అత్యంత దారుణమని బిజెపి చేరికల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన చేతుల మీదుగా స్థూపం ప్రారంభించినందుకు అమరవీరుల ఆత్మలు ఘోషిస్తాయన్నారు. గురువారం హుజురాబాద్ కెసి క్యాంపులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడం సరైన విధానం కాదని, తమ కార్యకర్తలు తలుచుకుంటే శిలాఫలకాలు పగల కొడతారని కానీ మేము ఆ రకంగా పిలుపునివ్వడం లేదన్నారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తూ బిజెపి కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని, ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని అసహనం వ్యక్తం చేశారు. తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రంలో కోట్లాది రూపాయల అప్పులు చేసి ప్రజల నెత్తిపై వడ్డీలు మోపిన ప్రభుత్వం సంబరాలు ఎలా చేసుకుంటారని ఈటల ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులు, వారికి వ్యతిరేకంగా వచ్చే వార్తలను కూడా తట్టుకునే స్థితిలో ఉన్నారన్నారు. ప్రజలు వారిపై తిరగబడే రోజులు త్వరలోనే వస్తాయని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పాలనకు ప్రజలే చరమగీతం పాడుతారన్నారు. దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే అందరికీ ఇవ్వాలని, బిసిల్లో ఏ కులమైనప్పటికీ పేద వారందరికీ లక్ష రూపాయల రుణాలు అందివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన బంధు ప్రభుత్వం మరిచిపోయిందని ప్రజల సొమ్ముతో ఉత్సవాలు జరుపుకుంటున్న ప్రభుత్వం మాడి మసైపోతుందని శాపనార్థాలు పెట్టారు. ప్రతిపక్షాలు భావాలను వ్యక్తీకరించకుండా పోలీసులు అడ్డుకుంటున్నారన్నారు. ఇటీవల మరిపల్లిగూడెంలో బడిబాట కార్యక్రమంలో మరణించిన విద్యార్థి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల రూపాయల పరిహారాన్ని అందించాలని ఈటల డిమాండ్ చేశారు. సిఎం కేసీఆర్ ప్రజల డబ్బుకు కాపలాదారుడు మాత్రమేనని ఓనర్ కాదని వ్యాఖ్యానించారు.

## విద్యుత్ షాక్ తో యువకుడి మృతి

### కుటుంబ సభ్యులను పరామర్శించిన బండి సంజయ్

రామడుగు, జూన్ 23 (మనం న్యూస్): రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందిన వంచ శ్రీకాంత్ రెడ్డి (24) అనే యువకుడు గురువారం విద్యుత్ షాక్తో మృత్యువాతపడ్డారు.వివరాలిలా ఉన్నాయి. వెదిర గ్రామంలోని మృతుని ఇంటి సమీపాన బాత్రూం నిర్మాణం చేస్తుండగా పైన ఉన్న 11 కెవి విద్యుత్ తీగలు తగిలి శ్రీకాంత్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మృతుని నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీకాంత్ రెడ్డి మృతదేహాన్ని కరీంనగర్కు తరలించి అంత్యక్రియల ఏర్పాట్లు చేయాలని స్థానిక బిజెపి నాయకులకు సూచించారు. మృతుని తండ్రి వీరారెడ్డి ఫిర్యాదు మేరకు రామడుగు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ ఏర్పాటులో అమరవీరుల ప్రాణత్యాగాలదే ముఖ్య భూమిక

### మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, జూన్ 22 (మనం న్యూస్): అమరవీరుల ప్రాణ త్యాగాలు తెలంగాణ ఏర్పాటులో ముఖ్య భూమిక వహించాయని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ అధ్యక్షతన నిర్వహించిన జడ్పీ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం శ్రీకాంతాచారి, పోలీస్ కిష్టయ్య తమ విలువైన ప్రాణాలను అర్పించారని, అలాంటి అమరవీరుల త్యాగాలే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మూలమన్నారు. అమరవీరుల కుటుంబాలను సీఎం కేసీఆర్ అక్కున చేర్చుకున్నారని, పోలీస్ కిష్టయ్య కుటుంబానికి అండగా నిలిచామని తెలిపారు. ఆయన బిడ్డ ప్రస్తుతం డాక్టర్ గా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలను ఆక్కున చేర్చుకొనే తీర్మాణానికి సభ్యులు సంపూర్ణ ఆమోదం తెలిపారు. అనంతరం 31 మంది అమరుల కుటుంబ సభ్యులతో పాటు జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపికైన గ్రామపంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు మంత్రి సన్మానించారు. కలెక్టర్ కర్ణన్ మాట్లాడుతూ అమరుల త్యాగం వల్లనే తెలంగాణ సాధించుకున్నామని వారి త్యాగఫలమే తెలంగాణ అభివృద్ధికి మూలమన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, జిల్లా పరిషత్ సీఈఓ ప్రియాంక, జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరడమంటే బిఆర్ఎస్‌కు సహకరించినట్లే

మొదటి పేజీ తరువాయి..

పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. స్టిక్కర్లను స్వయంగా అంటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ ను ఓడించాలి, ప్రజలను ఆదుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్న నాయకులంతా ఈ విషయంపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. లిక్కర్ నిందితులు తప్పించుకునే వీల్లేకుండా పకడ్బందీగా ఆధారాలు సేకరించే పనిలో సీబీఐ, ఈడీ నిమగ్నమై ఉందన్నారు. తొమ్మిదేళ్లుగా ప్రజలను పట్టించుకోని కేసీఆర్ ప్రచారం కోసం వెయ్యి కోట్ల ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఏనాడూ అమరవీరుల కుటుంబాల ముఖం చూడని ఆయన ఈ రోజు పిలిచి సన్మానం చేయడం, శంకరమ్మకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం వెనుక పెద్ద జిమ్మిక్కుందన్నారు. తెలంగాణకు కేంద్రం ఏం చేసిందనే అంశంపై కిషన్ రెడ్డి అన్ని వివరాలు ప్రకటించారన్నారు. బిఆర్ఎస్ పార్టీ కూడా ఎన్నికలప్పుడు ఏయే హామీలిచ్చారు? ఎన్ని నెరవేర్చారు? ఎంత అభివృద్ధి చేశారో వివరించాలని తాము కోరుతుంటే, కేసీఆర్ కుటుంబం మాత్రం అందుకు భిన్నంగా ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందన్నారు. అమరవీరుల దినోత్సవాలను జరుపడానికి కెసిఆర్‌కు, బిఆర్ఎస్ ప్రభుత్వానికి కనీస అర్హత లేదని, ఏనాడూ వారి కుటుంబాలను పట్టించుకోని కెసిఆర్, ఎన్నికలొస్తున్నాయని ఏదో జిమ్మిక్కు చేసి నమ్మించే యత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు 15 వేల ఇండ్లను ప్రారంభించారన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి పేపర్లు, టీవీల్లో యాడ్స్ ఇస్తూ ప్రజలు చెమటోడ్చి సంపాదించిన సొమ్ముతో కట్టిన పన్నుల ఆదాయాన్ని యాడ్స్ పేరుతో నీళ్లలా ఖర్చు చేస్తూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని సంజయ్ ధ్వజమెత్తారు. ఢిల్లీ ఎయిర్ పోర్టులో దళిత బంధు సక్సెస్ అని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చినట్లు హోర్డింగ్స్, వీడియోలు పెడుతున్నందుకు సిగ్గుండాలని వ్యాఖ్యానించారు. ధరణి తప్పుల తడక. రైతులు అల్లాడుతున్నారని, ధరణి బాధితులందరినీ కలిపితే పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించవచ్చన్నారు. కెసిఆర్‌కు నిజంగా దమ్ముంటే పరేడ్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ పెట్టి స్క్రీన్లు పెట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఎవరు ఎక్కువ అభివృద్ధి చేశారో చర్చకు రావాలని సవాలు విసిరారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే కేసీఆర్ నినాదంపై రైతులు కేసీఆర్‌ను చూసి అసహ్యించుకుంటున్నారన్నారు. పంజాబ్ పోయి చెల్లని చెక్కులిచ్చి తెలంగాణ పరువు తీశారని, రుణమాఫీ చేయకపోవడంతో జనం అల్లాడుతున్నరని, పైరు వేసే నాటి నుండి పంట చేతికొచ్చేదాకా రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. పంట చేతికొచ్చాక కొనుగోలు పేరుతో దోపిడీకి గురవుతున్నారని, కేసీఆర్ పాలనతో ఏ ఒక్క రైతు ఆనందంగా లేరని వ్యాఖ్యానించారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం రామగుండాన్ని అగ్రపథాన నిలబెట్టింది

### ఆమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ

### నా జీవితం ప్రజల కోసమే...

### రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని,జూన్ 22 (మనం న్యూస్): రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి పరంగా తెలంగాణ రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలబెట్టారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యమ నాయకుడే ఎమ్మెల్యే గా ఉంటే అభివృద్ధి కూడా ఉద్యమం లాగా దూసుకుపోతుందని నిరుపించానని అందుకు నిదర్శనం గత నాలున్నర సంవత్సరాలగా రామగుండం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధే నిదర్శనమన్నారు. తెలంగాణ బతుకులు మార్చేందుకు 2001 ఉద్యమనేత కేసీఆర్ ఉద్యమాన్ని ప్రారంభించారని, కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో టిఆర్ఎస్ పార్టీలో చేరి ఉద్యమంలో పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. కేసీఆర్ ఇచ్చిన పిలుపుతో యావత్ రాష్ట్ర ప్రజలు పిడికిలి బిగించి రోజుల తరబడి చేసిన పోరాటం స్ఫూర్తి దాయక మన్నారు.మన నీళ్లు, మన నియామకాలు, మన నిధులు మనకే రావాలని కేసీఆర్ ముందు నిలబడి పోరాటం సాగించడంతో ఢిల్లీ పీఠం కదిలిందన్నారు. రాష్ట్రం సాధించుకున్నాక మన నీళ్లు, మన నియా మకాలు, మన నిధుల ద్వారా సీఎం కేసీఆర్ గొప్ప ఆలోచనలతో అనతి కాలంలోనే బంగారు తెలంగాణగా మార్చుకున్నామన్నారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికులు చేసిన సకల జనుల సమ్మె చరిత్రాత్మకమన్నారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా రాష్ట్రాని నిలిపారన్నారు. ఉద్యమకారులకు అండగా ఉంటామని వాళ్లను కళ్ళలో పెట్టుకుని కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగీ అనిల్ కుమార్,డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు,టిబిజికేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య ,జడ్పీటీసీ ఆముల నారాయణ,కార్పొరేటర్లు సాగంటి శంకర్,దొంత శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్,కొమ్ము వేణుగోపాల్,కల్వచర్ల కృష్ణ వేణీ భూమయ్య,దాతు శ్రీనివాస్,బాల రాజ్ కుమార్ ,జనగామ కవిత సరోజిని,కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి,సర్పంచ్ లు ధర్మాజీ కృష్ణ ,తుంగపిండి సతీష్,మండల కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఘనంగా వరుణ యాగం



కరీంనగర్, జూన్ 22 (మనం న్యూస్): స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ సన్నిధానంలో గురువారం ప్రకృతి ఆరాధన వరుణ యాగం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ జ్యోతిష్య వాస్తు పండితులు నమిలి కొండ రమణాచార్య స్వామి ఆధ్వర్యంలో ఆరుద్ర కార్తె ఆశ్లేష నక్షత్రాన్ని పురస్కరించుకొని వర్షాలు పుష్కలంగా కురవాలని ఆకాంక్షిస్తూ ఉదయం నుంచి విష్వక్సేన పూజా, పుణ్యాహవాచనం, నవగ్రహాల ఆరాధన, ప్రకృతి ఆరాధన, ఆంజనేయస్వామికి అష్టోత్తర శతకలశాభిషేకం, వరుణ హోమాలను అత్యంత వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా నమిలికొండ రమణాచార్యులు మాట్లాడుతూ ఈ ప్రత్యేక యాగం ద్వారా ఎండ తీవ్రత తగ్గి, వాతావరణం చల్లబడుతుందని, వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పండితులు భరత్ కుమార్ ఆచార్యులు, మోహనకృష్ణచార్యులు, శేషం నవీనాచార్యులు, రామకృష్ణాచార్యులు, అర్చకులు రామాచార్యులు, వరుణ పారాణికులు జనార్ధన శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## రుణాల్లో సంచార జాతి కులాలకు ప్రాధాన్యతనివ్వాలి



గోదావరిఖని,జూన్ 22 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసిలకు రుణసదుపాయంలో వెనుకబడిన సంచార జాతుల కులాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల 36 కులాల ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గాదె రాజమల్లు గురువారం పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కుల తిరుపతి,జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి బద్రీ నవీన్ లు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



కొత్తపల్లి, జూన్ 22 (మనం న్యూస్): కొత్తపల్లి పట్టణం తొమ్మిదవ వార్డ్ లోని బయన్నదేవుని పురాతన గుడి నిర్మాణ పనులతో పాటు గుడి వరకు సిసి రోడ్ నిర్మాణపనులను మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు గురువారం ప్రారంభించారు. ఈ పనుల నిర్వహణ కోసం దివంగత సర్పంచ్ గుంటుక లక్ష్మీరాజు ప్రమీల జ్ఞాపకార్థం వారి కుమారుడు గుంటుక వంశీధర్ రెండు లక్షల రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ స్వర్గం వజ్ర నరసయ్య, కురుమ సంఘం అధ్యక్షులు పెద్ది బీరయ్య , రజక సంఘం అధ్యక్షులు జంగాలపల్లి కొమురయ్య కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు కెంచ లక్ష్మీపతి రైతు సంఘం నాయకుడు చిట్యాకరి శ్రీనివాస్ ,చిట్యాకరు బీరయ్య పుల్ల రాజు, శవల మల్లేశం, చిట్యాకరి రాజమల్లు గజ్జల శివరాం నంగి కొమరయ్య వేముల సంపత్ కురుమ సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమం

మానకొండూర్, జూన్ 22 (మనం న్యూస్): మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మానకొండూర్ మండల కేంద్రంతో పాటు పచ్చునూర్, ఈదులగట్టపల్లి గ్రామాల్లో ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు. అనంతరం బిజెపి మానకొండూర్ నియోజకవర్గ ఇంఛార్జి గడ్డం నాగరాజు, మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ బిజెపి ప్రభుత్వం ఆలోచన విధానంతో మోడీ ప్రభుత్వం కొనసాగుతుందని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, మండలప్రధాన కార్యదర్శి సోన్నకుల శ్రీనివాస్, నాయకులు కంది రాజి రెడ్డి, భాషబోయిన ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్, బల్ల అంజి, పూసాల బోసు, పిన్నింటి రాజేందర్ రెడ్డి, ఉయ్యాల శశిధర్, కూరకుల రాజు, పెంట రమేష్,



బాలగోని శ్రీనివాస్,గుండేటి లక్ష్మీనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం



హుజురాబాద్ రూరల్, జూన్ 22 (మనం న్యూస్): మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామంలో ఏర్పాటు చేసిన చందుపట్ల వెంకటేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటలు యువత ఐక్యతకు, శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడడంతో పాటుగా వారిని సమాజానికి ఉపయోగకరంగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల పరంధాములు, మాజీ ఉపసర్పంచ్ చందుపట్ల రాజేందర్, గూళ్ళ శ్రీనివాస్, సురేందర్, రమేష్, శ్రీనివాస్, సమ్మయ్య, కుమారస్వామి, క్రీడాకారులు పరుశరాములు, ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అనుబంధ సంఘాల అధ్యక్షుల నియామకం



కరీంనగర్, జూన్ 22 (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ అనుబంధ బిసి, ఎస్సీ, వాణిజ్య విభాగాల పార్లమెంట్ అధ్యక్షులను గురువారం నియమించారు. ఈ సందర్బంగా టిడిసి బిసి సెల్ పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ అధ్యక్షులుగా తాటికొండ శేఖర్, ఎస్సీ సెల్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులుగా బొలుమల్ల సదానందం, వాణిజ్య సెల్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులుగా ఎలిమిల్లి కిషన్, ప్రధాన కార్యదర్శిగా ఇట్టె మల్లేశం నియామకమయ్యారు. గురువారం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు వంచ శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాలను వారికి అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్యాడపు ఆగయ్య, దామెర సత్యం,కరీంనగర్ నియోజవర్గ ఇంచార్జి గంగాధర కనకయ్య, మానకొండూర్ నియోజవర్గ కో-ఆర్డినేటర్ ఎడ్ల వెంకటయ్య, తెలుగు యువత రాష్ట్ర నాయకులు రొడ్డ శ్రీధర్, నందాల శివచంద్రప్రసాద్, తెలుగు మహిళ పార్లమెంట్ అధ్యక్షురాలు గిరి హరిణి, మైనార్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు బసాలత్ మహ్మదాఖాన్, పార్టీ నాయకులు సందబోయిన రాజేశం, అక్కు అనూష, ఇట్టె మల్లేశం, మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది

### బల్మూరి వెంకట్

### కాంగ్రెస్ ఆధ్వర్యంలోకెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



హుజురాబాద్ రూరల్, జూన్ 22 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏర్పడిన కెసిఆర్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేదని, అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ బల్మూరు వెంకట్ అన్నారు. గురువారం హుజరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది దగా పేరుతో కెసిఆర్ ప్రభుత్వం చేయలేని పనులను వివరిస్తూ నిరసన ర్యాలీ చేపట్టి, సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొల్లూరి కిరణ్ పుష్పలత, ఆలేటి సుశీల, కిరణ్ రెడ్డి, కర్ర భగవాన్ రెడ్డి, అప్పల రఘుపతి, ఎండి.అఫ్సర్, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



శంకరపట్నం, జూన్ 22 (మనం న్యూస్): దశాబ్ధి దగా పేరిట రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతోన్న నిరసన కార్యక్రమంలో భాగంగా శంకరపట్నం మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పోలీస్ స్టేషన్‌ను ముట్టడించి తమ నాయకుడిని వదిలేయాలని నినాదాలు చేయడంతో కవ్వంపల్లి ని విడుదల చేశారు.

# ఆయన కళ్లు సజీవం

## గుండె పోటుతో మరణించిన యువకుని కళ్లు దానం చేసిన కుటుంబ సభ్యులు



కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 22 (మనం న్యూస్): ఆ యువకుడు మరణించినా.. ఆయన కళ్లు సజీవంగానే ఉన్నాయి. మృతుని కుటుంబ సభ్యుల ఉదారంతో నేత్రదానం ద్వారా మరో ఇద్దరికి వెలుగులు ప్రసాదించాయి. కరీంనగర్ లోని హనుమాన్ నగర్ కు చెందిన బెజ్జంకి రవీంద్ర చారి(33) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. గోదావరిఖనిలో విద్యాభ్యాసం చేసిన రవీంద్ర చారి, ప్రస్తుతం కరీంనగర్ లో నివాసముంటూ, ఓ ప్రైవేట్ బ్యాంక్ లో కలెక్షన్ బాయ్ గా పని చేస్తున్నాడు. రవీంద్ర చారి అకాలమరణంతో, కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోధిస్తున్నారు. నేత్రదానంతో మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని, సమాజ హితం కోసం ఆయన నేత్రాలను దానం చేయడానికి ముందుకు రావాలని కుటుంబ సభ్యులకు, రవీంద్ర చారి మిత్రులు గోలివాడ ప్రదీప్ కుమార్, వినోద్ పాండే, పొనుగంటి కార్తిక్, జంపాల రాజేష్ అవగాహన కల్పించారు. దీనికి స్పందించిన మృతుని భార్య లావణ్య, తల్లిదండ్రులు రామస్వామి, సరోజన, సోదరుడు మొగిలి, వదిన మం జుల, మామ రమేష్ బాబు, అత్త ఉమా, బావమరిది మహేశ్వర్ ముందుకు వచ్చారు. స్నేహితుల ఆధ్వర్యంలో టెక్నీషియన్ సతీష్ ద్వారా సేకరించిన నేత్రాలను, హైదరాబాద్ లోని ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంకుకు తరలిం చారు. అనంతరం నేత్రదాత రవీంద్ర చారికి ఘనంగా నివాళులర్పించారు. భర్తను కోల్పోయిన భార్య, కొడుకును కోల్పోయిన తల్లిదండ్రులు విషాదంలో కూడా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి నేత్రదా నం చేయడం గొప్ప విషయమని మృతుని స్నేహితులు కన్నీటితో కొనియాడారు. స్నేహితుని మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కాగా, సమాజ హితం కోసం నేత్రాలను దానం చేసి ఆదర్శంగా నిలిచిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రవణ్ కుమార్, లింగమూర్తి, ప్రతినిధులు రాజమౌళి, భీష్మాచారి, కే.ఎస్.వాసు అభినందించారు.

## బండి వ్యాఖ్యలతోనే బిజెపి గ్రాఫ్ పడిపోయింది

### రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ రవీందర్ సింగ్



కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 22 (మనం న్యూస్): బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ చేస్తోన్న వివాదాస్పద వ్యాఖ్యలతోనే బిజెపి గ్రాఫ్ మొత్తం పడిపోయిందని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ వ్యాఖ్యానించారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలతో పతాక శీర్షికలో ఉండాలన్న బండి ఆలోచన సరికాదని హితవు పలికారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఉన్న మూడు సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో ప్రచారానికి వెళ్తోన్న బండి సంజయ్ కి ఎదురుదెబ్బలే తగులుతున్నాయని ఎద్దేవా చేశారు. ప్రతి ఒక్కరు కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాల గూర్చి బండికి చెప్తూ రివర్స్ అటాక్ చేస్తున్నారని రవీందర్ సింగ్ అన్నారు. కరీంనగర్ అభివృద్ధి కొరకు కేంద్రం నుండి ఏం నిధులు తీసుకొచ్చారో మొదట బండి సంజయ్ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరుతానని తనను ప్రాధేయపడిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌కు వస్తోన్న ప్రజాదరణను చూసి ఓర్వలేని బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కలిసి నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కూర తిరుపతి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం వ్యాఖ్యల పట్ల బిఆర్ఎస్ వినూత్న నిరసన



కరీంనగర్, జూన్ 22 (మనం న్యూస్): మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎంపి, ఎఐసిసి సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ పాతవస్తువుల సేకరణ కేంద్రం రీథింక్, త్రిబులార్ సెంటర్ వద్ద మేయర్ వై. సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరి శంకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎడ్ల అశోక్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, నాయకులు తుప్పు పట్టిన రేకు డబ్బాలకు పొన్నం ప్రభాకర్ చిత్రపటాన్ని అతికించి చెత్తలో పడేసి నిరసన తెలిపారు. అనంతరం మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఎంపిగా పనిచేసి జిల్లా అభివృద్ధికి నయా పైసా తేలేదని, ప్రజలకు ఎలాంటి సేవలు అందించలేదని విమర్శించారు. జిల్లా అభివృద్ధి కి కృషి చేస్తూ నగరాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ వినోద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండి పడ్డారు. తీగల వంతెన, ఐటీ టవర్, మెడికల్ కళాశాల, మానేరు రివర్ ఫ్రంట్, ఆధునిక ఐలాండ్ లు, స్మార్ట్ సిటీ రోడ్లు, హైమాస్ వెలుగు, జిలుగులు చూసి పొన్నం ప్రభాకర్ అసూయతో రగిలిపోతూ సైకోలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గందే మాధవి, ఎడ్ల సరిత, అర్ష కిరణ్మయి, గంట కళ్యాణి, పిట్టల వినోద, గుగ్గిళ్ల జయశ్రీ, లెక్కల స్వప్న, సల్ల శారద, నక్క పద్మ, కోల మాలతి, నండెల్లి రమ, వాల రమణారావు, బోనాల శ్రీకాంత్, బండారి వేణు, నాంపల్లి శ్రీనివాస్ , జంగిలి సాగర్, తోట రాములు, జంగిల్ ఐలేందర్ యాదవ్, నాయకులు గందె మహేష్ తుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికాభివృద్ధికి దళిత బంధు చక్కటి మార్గం

### గూగుల్ సంస్థ టీం లీడర్ గౌరవ్ అగర్వాల్



కరీంనగర్, జూన్ 22 (మనం న్యూస్): దళిత బంధు పథకం ద్వారా దళితులు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి సాధించుటకు చక్కని మార్గం అని గూగుల్ సంస్థ టీమ్ లీడర్ గౌరవ్ అగర్వాల్ అన్నారు. గురువారం కరీంనగర్ లో దళిత బంధు పథకం ద్వారా ఏర్పాటు చేసిన అమెరికన్ టూరిస్టర్ షాపును గూగుల్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా గౌరవ్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నాణ్యమైన వస్తువుల కొరకు ప్రాధాన్యత ఇస్తారని, దళిత బంధు ద్వారా ఏర్పాటు చేసిన అమెరికన్ టూరిస్టర్ షాప్ నాణ్యమైన వస్తువులు అమ్ముతున్నారని, ఇది చాలా బాగా నడుస్తుందన్నారు. లబ్ధిదారునికి అవసరమైన వ్యక్తిగత సహకారం గూగుల్ టీం అందిస్తుందని తెలిపారు. ఈ షాపు నిర్వాహణ అనుభవంతో ప్రజల అభిరుచులు, అవసరాలకు అనుగుణంగా కరీంనగర్‌లో మల్టీ బ్రాండెడ్ షోరూమ్ ఏర్పాటు చేయుటకు అమెరికన్ టూరిస్టర్ షాప్ సభ్యులు ప్రణాళిక రూపొందిస్తున్నారన్నారు. అనంతరం గూగుల్ టీం జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్‌ను కలిసింది. ఈ సందర్భనలో బెంగళూరు,హైదరాబాద్ కు చెందిన గూగుల్ బృందం సభ్యులు ఇషాన్ దేశ్ పాండే , నిహారిక రెడ్డి,దినేష్ తివారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలను కలిసిన టిడబ్ల్యేజేఎఫ్ మండల కమిటీ సభ్యులు



సుల్తానాబాద్,జూన్ 22 మనం న్యూస్ : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ సుల్తానాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భానుప్రసాద్‌రావు, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిలను పెద్దపల్లి ఐబి గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వినోద్,జిల్లా సహాయ కార్యదర్శి సాబీర్ పాషా,సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు పల్ల మహేష్,మండల ప్రధాన కార్యదర్శి నూక రామదాసు,మండల కోశాధికారి పిట్టల పరమేష్,మండల ఉపాధ్యక్షుడు గోపికృష్ణ,మండల జాయింట్ సెక్రెటరీ ఓంకార్‌గౌడ్,సబ్బు సతీష్,పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రజలను దగా చేస్తోంది

### టిపిసిసి సభ్యులు శ్రీనివాస్



సిరిసిల్ల టౌన్, జూన్ 22 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు దగా చేస్తోందని టిపిసిసి సభ్యులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో దశాబ్ది దగా పేరుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి ఆర్డీవో కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలి వెళ్లి ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికార పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందంటూ పలు అంశాలను ప్రస్తావించిన ఫ్లెక్సీని ప్రదర్శించే క్రమంలో కాంగ్రెస్ నాయకులకు పోలీసులకు వాగ్వివాదం, తోపులాట జరిగింది. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేసి నాయకులు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దశాబ్ది దగా పేరుతో ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసగిస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డనాటి నుండి నేటి వరకు, ఎన్నికల సమయంలో వారు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటైనా అమలైందా అని ప్రశ్నించారు. దళితులకు మూడెకరాల భూమి, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్, ప్రతి సంవత్సరం అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు ఇస్తానన్న హామీ నెరవేర్చలేదంటూ పలు హామీలను గుర్తు చేశారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టించడం ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. అధికార పార్టీ పూర్తిగా పోలీసులను వాడుకుంటూ ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూస్తుందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగుల సత్యనారాయణ, మాజీ అధికార ప్రతినిధి చీటీ ఉమేష్ రావు, కేకే మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్, పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంకాయల మాలల అలంకరణలో శ్రీదుర్గాభవానీ అమ్మవారు



కరీంనగర్, జూన్ 22 (మనం న్యూస్): కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడమాసం శాఖాంబరీ ఉత్సవాలలో భాగంగా గురువారం శ్రీదుర్గాభవానీ అమ్మవారు వంకాయల మాలలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ అర్చకులు విశేష హారతులిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఆవు మృతి



చిగురుమామిడి,జూన్22( మనంన్యూస్) కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన తాళ్లపల్లి శ్రీనివాస్ కు చెందిన ఆవు పిడుగుపాటుతో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి,పిడుగు పడి మృతి చెందింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలంలో బుధవారం రాత్రి పిడుగుపాటుకు ఆవు మృతి చెందిందని తెలిపారు.ఆవు విలువ సుమారు 80వేలు ఉంటుందని తెలిపారు.బాధిత రైతును కరీంనగర్ డైరీ సుందరగిరి పాలకేంద్ర చైర్మన్ తాళ్లపల్లి సంపత్ కుమార్ పరామర్శించారు. పాడి రైతు తాళ్లపల్లి శ్రీనివాస్ ను ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



జగిత్యాల జూన్ 22.(మనం న్యూస్) జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేటలో ఉడుగుల పోచమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ రమణలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముదిరాజ్ ల కుల దైవం పెద్దమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమం హస్నాబాద్ లో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంబాల రామ్ కుమార్,భారతి రాజయ్య, నాయకులు శ్రీనివాస్,చిరంజీవి,మహేష్,శ్రీకాంత్, జంగిలి రాజేష్, ప్రవీణ్ రమేష్, లక్ష్మన్, నవీన్, నాయకులు, కుల సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వినూత్న నిరసన

**- పదితలల కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం**

**- అడ్డుకునేందుకు యత్నించిన పోలీసులు**

**- బిఆర్ఎస్ ఫ్లెక్సీలను చించివేసిన కాంగ్రెస్ శ్రేణులు**

కరీంనగర్, జూన్ 22 (మనం న్యూస్): దశాబ్ది ఉత్సవాల పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని వృధా చేస్తోందని నిరసిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో వినూత్న కార్యక్రమం చేపట్టింది. నగరంలోని ఇందిరా చౌక్‌లో దశాబ్ది దగా పేరిట నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం సందర్భంగా పది తలలతో కూడిన సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, కాంగ్రెస్ శ్రేణులకు మధ్య తోపులాట జరిగింది. పోలీసుల తీరుతో ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడ ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఫ్లెక్సీలను చించివేశారు. ఈ సందర్భంగా పిసిసి అధికార ప్రతినిధి కత్తి వెంకటస్వామి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు రోహిత్‌రావులు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని వృధా చేస్తుందని, ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి ప్రకటించిన 10 హామీలను విస్మరించిన ముఖ్యమంత్రి కేసీఆర్ వైఖరికి నిరసనగా కెసిఆర్ విస్మరించిన 10 హామీలను సూచిస్తూ పది తలల రావణ కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసినట్లు తెలిపారు. ప్రధానంగా అమలు చేయని హామీలైన రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, నిరుద్యోగులకు ఉద్యోగాలు, గిరిజన, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, పోడు భూముల పట్టాల పంపిణీ ఇలాంటి అనేకమైన హామీలు అమలు చేయకుండా ఏ ముఖం పెట్టుకొని దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్నారని ప్రశ్నించారు. ఏ ఆలోచనతో సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారో, అందుకు అనుగుణంగా సామాజిక సంక్షేమ తెలంగాణ ప్రజలకు అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ తీసుకుంటుందన్నారు. దిష్టిబొమ్మల దహనంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కు కనువిప్పు కలిగి ప్రజాస్వామ్యానికి గౌరవం ఇచ్చి సమీక్షించుకొని ఈ మూడు నెలల సమయంలో హామీలను అమలు చేసే ప్రయత్నం చేయాలని లేదంటే చరిత్రహీనులుగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు



ఎండి.తాజ్, పడాల రాహుల్ గౌడ్, కర్ర సత్య ప్రసన్నారెడ్డి, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, సమద్ నవాబు, రహమతు హుస్సేన్, ఎస్ఏ.మోసిన్, మేనేని రోహిత్ రావు, అబ్దుల్ రహమాన్, బోనాల శ్రీనివాస్, కుర్రపోచయ్య, సయ్యద్ అఖిల్, లింగంపల్లి బాబు, సలీముద్దీన్, గడ్డం విలాస్ రెడ్డి, మేకల నర్సయ్య, ఎండి.చాంద్, దండి రవీందర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, విక్టర్, దన్ను సింగ్, బత్తిని చంద్రయ్య గౌడ్, సిరాజు హుస్సేన్, షబానా మహమ్మద్, పంజాల స్వామిగౌడ్, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, ఇర్ఫాన్, ములకల కవిత, ఉరడి లత, సాయిళ్ల రాజు, అబ్దుల్ బారి, పొన్నం శ్రీనివాస్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, నిహాల్, నెల్లి నరేష్, నదీమ్, గడ్డం శ్రీనివాస్, గంగుల దిలీప్, శ్యాంసుందర్ రెడ్డి, హరీష్, ఫిరోజ్, నవాజ్, ములుగు ప్రకాష్, వీరేశం, రాజ్ కుమార్, నూనె గోపాల్ రెడ్డి, రామిరెడ్డి, హనీఫ్, మోసర్ల రామ్ రెడ్డి, సిరిపురం నాగప్రసాద్, అఫ్సర్, సుంకరి గణపతి, మేతుకు కాంతం, కమల్, నదీమ్, నెల్లి నరేష్, గడప అజయ్, వరదాల లింగమూర్తి, షహింషా, దీకొండ శేఖర్, హనీఫ్, ముక్క భాస్కర్, దుబాసి మోహన్, ముల్కల మోహన్, శారద, సోహెల్, దామోదర్, ఎఫ్రా, జ్యోతి, కీర్తి కుమార్, పొలాస వాసు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు



కరీంనగర్,జూన్22( మనం న్యూస్): స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా 50 మంది పోతురాజుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరచాయి. అత్యంత భక్తి శ్రద్ధలతోబోనాలను వేడుకగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ దుర్గా మాత చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బోనాలకు ప్రత్యేకత ఉందని మరియు మతాలకతీతంగా అట్టహాసంగా నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా మత సామరస్యాన్ని పెంపొందించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తుందని అన్నారు.బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా విదేశాల్లో సైతం బోనాల పండుగను ఉత్సాహంతో వేడుకగా నిర్వహిస్తు సకల శక్తులను ప్రసాదించే గొప్ప ప్రక్రియని ఆషాఢ మాసం రాగానే బోనాలను ప్రత్యేకంగా ఉత్సవంలా నిర్వహిస్తారని తెలిపారు. ప్రత్యేకంగా ఈ ఉత్సవాలను ప్రకృతి సరిగ్గా ఉండాలని, వర్షాలు సకాలంలో కురువాలని మరియు ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వహిస్తారని తెలిపారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన'అంభా భవాని అంభే భవాని' 'తెలంగాణం సమర్పించింది ఒక బంగారు బోనం' జాతరో జాతర బాల్కంపేట ఎల్లమ్మ జాతర నృత్యాలు చాలా ఆకర్షించింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా విశ్వాసం చూరగొన్న బిజెపి మోడీ ప్రభుత్వం

### జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర



తిమ్మాపూర్, జూన్ 22 (మనం న్యూస్)కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలన తో ప్రజల విశ్వాసం చూరగొన్నదని , ప్రధాని మోదీ సుపరిపాలన కు ప్రజలంతా సంపూర్ణ మద్దతు తెలి యజేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంత ల కళ్యాణ్ చంద్ర తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులోని 133,134 పోలింగ్ బూత్ లలో గడపగడపకు వెళ్లి మోడీ ప్రభుత్వ 9 ఏళ్ల పాలన ప్రగతికి సంబంధించిన కరపత్రాన్ని ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యా ణ్ చంద్ర మాట్లాడుతూ బిజెపి మోడీ ప్రభుత్వం దేశ హితం కోసం అనుక్షణం ఆలోచన చేస్తుందన్నారు. దశాబ్దాల కాలం పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలను కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. ముఖ్యంగా 370 ఆర్టికల్, త్రిబుల్ తలాక్, అయోధ్య రామ మందిరం, వన్ నేషన్ వన్ రేషన్, డిజిటల్ ఇండియా, విదేశాంగ విధానం, మేకిన్ ఇండియా, నేషనల్ హైవేస్ , ఆత్మ నిర్భర్ భారత్, స్వచ్ఛభారత్, 220 ఉచిత కరోనా వ్యాక్సిన్ , 80 కోట్ల మందికి మూడే ళ్లుగా ఉచితరేషన్ , నూతన విద్యా విధానం లాంటి అనేక నిర్ణయాలతో మోడీ ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాదాపు 5 లక్షల కోట్ల నిధులు వెచ్చించిందన్నారు. ప్రజల సంక్షేమం అభివృ ద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అన్ని రంగాలను బలోపేతం చేయడానికి తగిన ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరవీరుల దినోత్సవం



రాజన్న సిరిసిల్ల, జూన్ 22 (మనం న్యూస్): రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన గురువారం అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అమరువీరుల స్థూపం వద్ద ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు ఎస్పీ చంద్రయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ కు రూ.20 కోట్ల నిధులు మంజూరు

### -కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే డా.రసమయి



తిమ్మాపూర్, జూన్ 22 (మనం న్యూస్): మానకొండూర్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం రూ.20 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి కేటీ ఆర్ ప్రకటించారు. కరీంనగర్ లో బుధవారం రాత్రి తీగల వంతెన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి కేటీఆర్ ని సదాశివపల్లి నుండి మానకొండూర్ వరకు ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్, మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ కోరారు. వెంటనే స్పందించిన కేటీఆర్ రూ.20 కోట్లు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన కేటీఆర్ కు ఎమ్మెల్యే రసమయి కృతజ్ఞ తలు తెలిపారు.

## అల్ఫోర్స్ నీట్ - 2023 ర్యాంకర్లను సన్మానించిన యూబిఐ



కరీంనగర్,జూన్22 (మనం న్యూస్): నీట్ – 2023 లో ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులకు యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో కళాశాలలో ఘన సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా యూనియన్ బ్యాంక్ డిప్యూటి రీజనల్ హెడ్ ఆత్మారామ్ పాల్గొన్నారు. ఆత్మారామ్ మాట్లాడుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎలాంటి లోన్ సహాయ చేయడానికైన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దంగా ఉందని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డావి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదివితే ఎంతటి విజయాన్ని అయినా సాధించవచ్చాన్నారు. నీట్ లో ర్యాంకులు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో అత్యుత్తమ డాక్టర్లుగా సమాజానికి సేవలు అందించాలని అన్నారు. ర్యాంకర్లను సన్మానించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఛీఫ్ మేనేజర్ (అర్.ఏల్.పి)వి. మారుతి మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు అందించే ఎడ్యుకేషనల్ లోన్ల గురించి వివరించారు.

# కెటిఆర్ మద్యం, డబ్బులు పంచలేదని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రమాణం చేయాలి

### అబద్దాలు వల్లెవేయడంలో కెటిఆర్ తండ్రిని మించారు

### నేరెళ్లలో దళితుల ఊచకోతకు బాధ్యులు కెటిఆర్ కాదా..?

### సీనియర్ కాంగ్రెస్ నాయకులు కెకె.మహేందర్ రెడ్డి

సిరిసిల్ల టౌన్, జూన్ 22 (మనం న్యూస్): ఎన్నికల సందర్భంగా మద్యం, డబ్బులను పంచనని ప్రకటనలిస్తోన్న మంత్రి కెటిఆర్, దాన్ని నిరూపించుకునేందుకు అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రమాణం చేయాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె.మహేందర్ రెడ్డి సవాల్ విసిరారు. సిరిసిల్ల నియోజకవర్గంలో కెటిఆర్ పోటీ చేసిన ప్రతి సారి మద్యం, డబ్బులు ఏ విధంగా ఏరులై పారాయో ప్రజలింకా మరవలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వమిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ నిర్వహిస్తూ ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరిన కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అడ్డుకోవడంతో





కార్యకర్తలకు, వారికి మధ్య తోపులాట జరిగింది. అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచలేదని కెటిఆర్ వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. ఊరికో బెల్టుషాపు ఏర్పాటు చేసి అమాయక ప్రజలను మందుకు బానిసలు చేసేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతూ పబ్బం గడుపుతున్నారన్నారు. నేరెళ్లలో దళితుల ఊచకోతకు కారణం కెటిఆర్ యేనని ఆరోపించారు. రాష్ట్రంలో కెసిఆర్ పాలన ప్రారంభమైన నాటి నుంచి అవినీతి, అక్రమాలే తప్ప అభివృద్ధి జరిగింది శూన్యమని మహేందర్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరితే అధికార బలంతో అణగదొక్కాలని చూస్తున్నారన్నారు. ఇంత కాలం దోచుకోవడమే పనిగా పెట్టుకున్న కెసిఆర్ ప్రభుత్వం ప్రజల సొమ్మును అప్పనంగా దోచుకోవడానికే దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాల సంక్షేమం, అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో కొనసాగుతోన్న అవినీతి, అక్రమ, నిరంకుశ పాలన పట్ల ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పరచడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనిది

### ఎన్ టి వై ఎస్ ఎస్, అధ్యక్షుడు బిజిగిరి నవీన్ కుమార్



కరీంనగర్,జూన్2( మనంన్యూస్)అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి అని నవ తెలంగాణ యువజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బిజిగిరి నవీన్ కుమార్ అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద నవ తెలంగాణ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిజిగిరి నవీన్ కుమార్ మాట్లాడుతూ అమరుల త్యాగాలను వెలకట్టలేమని అమరవీరుల త్యాగం ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావడం జరిగిందన్నారు.తెలంగాణ సాధన కోసం శ్రీకాంతాచారి, పోలీస్ కిష్టయ్య,మరి ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను అర్పించారని తెలిపారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో చాలామంది విద్యార్థులు అమరులై ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కీలక పాత్ర పోషించాలని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదిగాదాం స్వామి యాదవ్,కరీంనగర్ విశ్వ సహాయ ఫౌండేషన్ కన్వీనర్ పులిమాటి సంతోష్, శ్రీ శాతవాహన ఎన్జీవో అధ్యక్షుడు గుండేటి శ్రీనాథ్, వంశీ, రాజు, అంజి ,అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ సుపరిపాలన కు సంపూర్ణ మద్దతు

### బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యులు ఇ.నాగేశ్వర్ రెడ్డి



తిమ్మాపూర్, జూన్ 22 ( మనం న్యూస్): కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలన తో ప్రజల విశ్వాసం చూరగొన్నదని , ప్రధాని మోదీ సుపరిపాలన కు ప్రజలంతా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారని బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహత్మనగర్ గ్రామంలోని 145,146,147 బూత్ లలో గడప గడప కు నరేం ద్ర మోడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ బిజెపి మోడీ ప్రభుత్వం దేశ హితం కోసం అనుక్షణం ఆలోచన చేస్తుందన్నారు. ఆ దిశగానే 9 ఏళ్ల పాలనలో చారిత్రక సాహసోపేత నిర్ణయాలను మోడీ ప్రభుత్వం తీసుకుందని, దీనితో నేడు దేశ దిశ దశ లను మార్చిందని, ప్రపంచంలోని అగ్రరాజ్యాల వరుసలో భారతదేశం కూడా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాదాపు 5 లక్షల కోట్ల నిధులు వెచ్చించిందన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అన్ని రంగాలను బలోపేతం చేయడానికి తగిన ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, రెగుల శ్రీనివాస్, ఎలుక మురళి, జక్కుల శ్రీనివాస్, బీ. రమణారెడ్డి, ప్రేమ్ చందు. అక్షయ్ కుమార్ తో పాటు పార్టీ శ్రేణు లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం

- ప్రతి రంగంలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించింది
- అమరుల కుటుంబాలకు అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా ఉంది
- అమరుల త్యాగాలు శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతాయి
- అమరుల ఆశయ సాధన దిశగా మనమంతా కృషి చేయాలి
- శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.ప్రసాద్‌రావు







పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 22 మనం న్యూస్ : అమరుల త్యాగఫలంతో ప్రత్యేక తెలంగాణరాష్ట్రం ఏర్పడిందని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భానుప్రసాద్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం పెద్దపల్లి నియోజక,జిల్లా కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం వద్ద గల అమరుల స్థూపం వద్ద నిర్వహించిన అమరుల సంస్మరణ దినోత్సవంలో శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భానుప్రసాద్‌రావు,జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ,పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి లు పాల్గొని అమరవీరుల స్థూపంకు పూల మాలలు వేసి అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో అమరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్.టి.భాను ప్రసాద్‌రావు మాట్లాడుతూ తొలి,మలి,తుదిదశ ఉద్యమాల్లో రాష్ట్ర సాధన కోసం ప్రాణాలనుసైతం లెక్కచేయకుండా అనేకమంది త్యాగధనులు ఉద్యమంలో పాల్గొన్నారని వారి త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని ఆయన అన్నారు. 1969 లో ఉవ్వెత్తున వచ్చిన ప్రజాఉద్యమం తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష ప్రజలలో ఉన్నప్పటికీ,దానికి ఒక వేదిక కల్పించి 2001 లో ఉద్యమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని,14 ఏళ్ల పాటు శాంతియుతంగా ఉద్యమ పందాతో ముందుకు తీసుకొని వెళ్లారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దాదాపు 14 సవంత్సరాల పాటు సుదీర్ఘ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం అయ్యారని,యువకులు,విద్యార్థులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆత్మ బలిదానం చేసుకున్నారని,ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరవీరుల ప్రాత శాశ్వతంగా నిలిచిపోతుందని చీఫ్ విప్ పేర్కొన్నారు. అమరుల త్యాగంతో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేసిన అన్ని రంగాలలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దామని,గత 20 రోజులుగా వివిధ శాఖల నుంచి అందదఅందుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను,వచ్చిన మార్పులను వివరిస్తూ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నామని ఆయన తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో రాష్ట్ర సాధన కోసం 37 మంది ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా ఆత్మ బలిదానం చేసుకున్నారని,వీరి త్యాగాలను గుర్తిస్తూ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 10 లెక్షలు ఆర్థిక సహాయం,అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆ కుటుంబాలకు ఆసరాగా,అండగా సీఎం కేసీఆర్ నిలిచారని ఆయన తెలిపారు. అమరుల ఆశయాల సాధన దిశగా మనమంతా కృషి చేయాలని,వారి ఆశయాలను నిరంతరం గుర్తు చేసుకుంటూ ఆ దిశగా రాష్ట్ర ప్రయాణం జరగాలని,సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ ఆకాంక్షలను,అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తూ అద్భుత పాలన సాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ 14 సంవత్సరాల పాటు సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాల వారు పాల్గొన్నారని,ప్రొఫెసర్ జయశంకర్,కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి మహనీయులు అందించిన సహాయ,సహకారాలు,స్ఫూర్తితో సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమ వేడిని ఢిల్లీకి తాకే విధంగా పోరాడారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థులు నిప్పు కనికల్లాగా పాల్గొని పోరాడారని,ప్రత్యేక సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అర్పించారని,ఒంటి పై నిప్పుతో కాలుతున్నప్పటికి శ్రీకాంతాచారి జై తెలంగాణ నినాదం పలికారని,మన పెద్దపల్లి జిల్లా వారు ఉద్యమ సమయంలో ప్రాణాలు అర్పించారని ఆయన తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అమరుల త్యాగఫలం అని,అనేక మంది ఉద్యమకారులు చేసిన త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని,వీరి త్యాగాలను మనం నిరంతరం స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు ఐకమత్యంతో కృషిచేయాలని ఆయన తెలిపారు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని అమరవీరుల కుటుంబాల వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమరవీరుల కుటుంబాలతో కలిసి శాసనమండలి చీఫ్ విప్,జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే,అదనపు కలెక్టర్ అల్పాహారం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అమరవీరుల కుటుంబ సభ్యులు,అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్,పెద్దపల్లి మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ మమతారెడ్డి,పెద్దపల్లి జెడ్పిటిసి బండారి రామ్మూర్తి ,జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్,శ్రీరామ్‌పూర్ జడ్పిటిసి తిరుపతిరెడ్డి,సుల్తానాబాద ఎంపీపీ బాలాజీరావు ,మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి..!

### సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి




రామగిరి,జూన్ 22 మనం న్యూస్ : తెలంగాణ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం కల్వచర్ల గ్రామపంచాయతీ ఆవరణంలో అమరవీరులు సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అమరవీరుల స్థూపానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం శ్రీకాంతాచారి పోలీస్ కిష్టయ్యతో పాటు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం మృతి చెందిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యులు భాస్కర్‌రావు,మాజీ జెడ్పీటిసి గంట వెంకట రమణారెడ్డి,అంగన్వాడీ టీచర్స్ రజిత,శంకుతల,వివో సభ్యులు తాటి స్వప్న, జాపతి, కనకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందనున్న జీఎం (ఓసిపి)కి సన్మానం

రామగిరి,జూన్ 22 మనం న్యూస్ : సింగరేణి సంస్థలో జనరల్ మేనేజర్ ఉపరితల గనులు(ఓసిపి) లు కార్పొరేట్‌గా విధులు నిర్వహిస్తున్న వై.గోపాల కృష్ణమూర్తి పదవి విరమణ ఈ నెల 30 న పొంద నున్నారు. వారిని గురువారము జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరం నందు జరిగిన కార్యక్రమంలో ఆర్జీ–3 జిఎం ఎన్ సుధాకర్‌రావు,ఏపిఏ జిఎం కే. వెంకటేశ్వర్లు లతో పాటు ఇతర అధికారులు,పుష్పగుచ్చాన్ని అందజేసి,శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ పలు పదవుల్లో సుమారు 37 సంవత్సరాలు సింగరేణి సంస్థలో విధులు నిర్వహించి,క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందిన జీఎం వై జీ కే మూర్తి చేసిన పనులను గుర్తు చేస్తూ కొనియాడారు. అదేవిధంగా అతను చేసిన పనులను పలువురు అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ పి.ఎలీషా,ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధా కృష్ణ,ఎం నరేందర్,ఎస్ వో టూ జిఎం లు డి బైద్య,జి.రఘుపతి,ఫైనాన్స్ ఏజిఎం పి శ్రీనివాస్, ఏరియా సర్వే అధికారి జైనులబద్దిన్,ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్.శ్రీనివాస్,ఎం నాగరాజు, డిజిఎంఈఈ కే.చంద్రశేఖర్,ఫారెస్ట్ బి.కర్ణ పర్చేస్,అధికారులు పిడి సుధాకర్,ఈ నాగేశ్వరరావు ,సీనియర్ ఎస్టేట్స్ అదికారి కే.ఐలయ్య,సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ ఈ.లక్ష్మీ నారాయణ,డివైపిఎం ఎం రవీందర్‌రెడ్డిలతో పాటు వివిధ విభాగాల అధిపతులు,అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

### సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు





రామగిరి,జూన్ 22 మనం న్యూస్ : రత్నాపూర్ గ్రామపంచాతీ కార్యాలయంలో గురువారం ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం కోసం మృతి చెందిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉడుత శంకర్,కెక్కర్ల ఉషారాణి,కొవ్వూరి సురేష్,బొంగురాల రవి, ఏఈవో గుడికందుల అరవింద్,సెక్రటరీ పెండ్లి రమ్య ,కారొబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## త్యాగధనుల ఆశయాలను కొనసాగిస్తోన్న

# బిఆర్ఎస్ ప్రభుత్వం

### ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

### ఘనంగా అమరవీరుల స్థూపం ఆవిష్కరణ

హుజురాబాద్ రూరల్, జూన్ 22 (మనం న్యూస్): కెసిఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణ ఉద్యమం ఉజ్వలంగా ఎదుగడానికి కృషి చేసిన త్యాగధనుల ఆశయాలను బిఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని ఎమ్మెల్సీ పాడికౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని అమరవీరుల స్థూపాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలుసుకున్న అనేక అంశాలను పరిశీలించిన కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటిలోని ఒక వ్యక్తికి ఖచ్చితంగా అందాయన్నారు. ఉద్యమంలో త్యాగాలు చేసిన వారి ఆశయాలను, ఆశలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న ఈ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ ఆర్డీఓ బి హరి సింగ్ ఏసిపి కోట్ల వెంకటరెడ్డి మున్సిపల్ చైర్



పర్సన్ గందె రాధిక ఎంపీపీ రాణి , వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల కమిషనర్ సమ్మయ్య ఎంపీపీలు ముసిపట్ల రేణుక పావని మమత కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### ఉద్యమ నేత శ్రీకాంతచారికి

### నివాళులర్పించిన విద్యార్థి జేఏసీ నాయకులు



సుల్తానాబాద్,జూన్ 22 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రం కోసం తన ఉజ్వల భవిష్యత్తును త్యాగం చేసి రాష్ట్ర సాధన లక్ష్యంగా ప్రాణాలను ఇచ్చిన శ్రీకాంత్‌చారిని యావత్ తెలంగాణ ప్రపంచం ఎన్నటికి మరవదని విద్యార్థి జేఏసీ జిల్లా కో కన్వీనర్ సురశ్యామ్ అన్నారు. గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని వెంకటస్వామి విగ్రహం సమీపాన శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం శ్రీకాంత్ చారి తన ప్రాణాలను ఆర్పించారని శ్రీకాంతచారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించాలని అన్నారు. తెలంగాణ సాధనలో ఎందరో యువత విద్యార్థి నాయకులు ప్రాణాలను ఆర్పించి రాష్ట్ర సాధన లక్ష్యంగా ఉద్యమం చేపట్టారని అన్నారు. నేటి స్వరాష్ట్రంలో వారి కుటుంబాలకు సముచిత స్థానం కల్పించి గుర్తింపుని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ తెలంగాణ ఉద్యమకారులు బండి సంపత్,న్యాతరి కాశీ చరణ్,దేశెట్టి సందీప్,కొయ్యడ అజయ్,కోట సురేందర్,ఎండి రహేల్,మంద వెంకటేష్,చిలగాని సందీప్,పెంట చరణ్ లతో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యమ నేతలు విద్యార్థి యువత నాయకులు పాల్గొన్నారు.

### ఏజేఆర్ ఫౌండేషన్ మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

### వివిధ సంస్థల్లోకి ఎంపికైన 356 మంది యువతీ, యువకులు



కరీంనగర్, జూన్ 22 (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో గురువారం ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ డ్రైవ్ జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ అంబటి జోజి రెడ్డి, విశిష్ట అతిథులుగా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, బార్ అసోసియేషన్ మాజీ చైర్మన్ ఎర్రం రాజిరెడ్డి పాల్గొన్నారు. జాబ్ మేళా సందర్భంగా నలంద కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ డి బి ఫైనాన్షియల్ సర్వీసెస్, టాటా క్రోమా ఇన్ఫినిటీ ప్రైవేట్ లిమిటెడ్, విన్స్ గ్లోబల్ సర్వీసెస్, మెడ్ ప్లస్, ఇండియా మార్ట్, ఎన్నో సోర్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, వి ఎల్ ఆర్ ఫెసిలి టేటర్స్ ప్రవేట్ లిమిటెడ్, లింక్ వెల్, శ్రీ జి హెచ్ ఆర్ సర్వీసెస్, గూగుల్ పే, కాల్ మాన్ సర్వీసెస్, జింపాక్ట్, ముత్తూట్ గ్రూప్, విరాట్ ప్లాంట్ ఆర్గానిక్స్, ఆదర్శ ఆటోమేటిక్స్, హెచ్ వన్ హెచ్ ఆర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, బిగ్ బాస్కెట్, విప్రో, శ్రీ విజయ బయో ఫెర్టిలైజర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్రీమియర్ హెల్త్ కేర్ సర్వీసెస్, క్యాపిటన్ సర్వీసెస్ లిమిటెడ్, రిలయన్స్ జియో సర్వీసెస్, తదితర ప్రముఖ కంపెనీలు హెచ్చార్లు పాల్గొన్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు జరిగిన ఈ మేళాలో 356 మంది ఎంపికైనట్లు ప్రకటించారు. ఫౌండేషన్ చైర్మన్ అంబటి జోజి రెడ్డి, ఆయా సంస్థల హెచ్ఆర్ లు ఎంపికైన యువతీ, యువకులకు ధృవీకరణ పత్రాలు అందించారు. అనంతరం ఉద్యోగం సంపాదించిన వారికి శుభాకాంక్షలు తెలిపి, కంపెనీల నుండి వచ్చిన హెచ్ ఆర్ లు అందరికి శాలువాలు కప్పి మెమొంటోలతో సత్కరించారు.



### రైస్ మిల్లర్స్ అసోసియేషన్

### అధ్యక్షుడిగా పురుషోత్తమరావు

సుల్తానాబాద్ జూన్ 22 (మనం న్యూస్,): సుల్తానాబాద్ మండలం రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎర్రవెల్లి పురుషోత్తం రావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక రైస్ మిల్లర్స్ భవనంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్నిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎడవల్లి విజయపాల్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ గా సముద్రాల ధర్మేందర్ కోషాధికారిగా పల్ల సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొమురవెల్లి శ్రీకాంత్,ఉపాధ్యక్షులుగా ఇనుగాల అనంతరెడ్డి, ఆనందరావు, సంతోష్ రావు, గోపాల్ రెడ్డిలు, ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా ఎర్రవెల్లి లక్ష్మణరావు, కొమురవెల్లి రాజేష్, ఆడెపు పాండు,రామారావు ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా శంకర్ రెడ్డి,ప్రకాష్ రావు రంగారెడ్డి పన్నాల రాములు ఎన్నిక అయ్యారు. కార్యవర్గ సభ్యులుగా శరత్,అశోక్ లు ఎన్నికయ్యారు. ఈ సమావేశం లో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం నాయకులు మొరపల్లి తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి రాజన్నలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల డబ్బు వృధా

### మంచిర్యాల పట్టణ అధ్యక్షులు తూముల నరేష్



మంచిర్యాల జూన్ 22 (మనం న్యూస్) తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ ,పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపట్టడాన్ని నిరసిస్తూ మంచిర్యాల లోని లక్ష్మీ థియేటర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కేసీఆర్ ప్రభుత్వ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు తూముల నరేష్, పిసిసి సభ్యులు కొండ చంద్రశేఖర్ లు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల కాలం మాత్రమే అయిందని కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం సుమారు 20 రోజులుగా అధికారిక లాంచనాలతో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడానికి గల కారణం రానున్న ఆరు నెలల్లో ఎన్నికలు ఉన్నాయని, దశాబ్ది ఉత్సవాల పేరుతో పార్టీ ప్రచారం చేసుకుని వందల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న విధానాన్ని తెలంగాణ ప్రజలకు గమనిస్తున్నారని అన్నారు. మంచిర్యాల పట్టణంలో కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షులు కౌన్సిలర్ రామగిరి భానేశ్, బిసి సెల్ అధ్యక్షులు వడ్డె రాజమౌళి,మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత,యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు షేర్ పవన్ ,డిసిసి సభ్యులు ఆది సంజీవ్,సీనియర్ నాయకులు దాసరి లచ్చన్న,గట్టు స్వామి,ప్రకాష్,మోహన్ రెడ్డి,శ్రీరాముల తిరుపతి,తోట సంతోష్, శ్రావణ్, కుమార్,వొన్నోజుల శ్రీనివాస్,అజయ్, షకీల్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

### దశాబ్ది ఉత్సవాల పేరుతో లక్షలు వృధా

### కాంగ్రెస్ నాయకులు డా. దాసారపు శ్రీనివాస్

మందమర్రి జూన్ 22 (మనం న్యూస్): ప్రజాధనంతో తెలంగాణలో దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని కాంగ్రెస్ చేన్నూర్ నియోజకవర్గ నాయకులు దాసరపు శ్రీనివాస్ విమర్శించారు.కాంగ్రెస్ చేన్నూర్ నియోజకవర్గ నాయకులు దాసరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక దొరల బంగ్లాస్ ఏరియాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగుతుందని తన ఇష్టారీతినా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ పార్టీ ప్రచారం కోసం ప్రభుత్వ అధికారులతో ప్రచారం



చేయి స్తున్నారని ఆయన అన్నారు. ప్రజలు దీన్ని గమనిస్తున్నారని రాబోవు రోజుల్లో కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు టిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వ మేనని భీమా వ్యక్తం చేశారు. అనంతరం ఉత్సవాల పేరుతో లక్షలు వృధా చేస్తున్న ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్. అశోక్. రాజేష్. యాదగిరి. లక్ష్మీ. వసంత. ప్రవంతి. కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాల ఫలమే తెలంగాణ స్వరాష్ట్రం

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ,జూన్ 22 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరులు చేసిన త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో గురువారం రోజున తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల అమరవీరుల స్తూపం వద్ద జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి పూల మాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అమరుల త్యాగాలు మరువలేనివని, వారి త్యాగాల ఫలితం గానే నేడు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి ఫలాలు అనుభవిస్తున్నామని అన్నారు. ఈ నెల 2 నుండి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో అమరవీరులకు ఒక రోజున కేటాయించడం సంతోషంగా ఉందని తెలిపారు. అమరుల త్యాగాలను గౌరవించుకోవడంలో భాగంగా అన్ని విద్యాసంస్థలు, గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలు, మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ లలో 2 నిమిషాలు మౌనం పాటించి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల జిల్లా నుంచి 9



మంది అమరవీరులను కలిగి ఉండడం గర్వంగా ఉందని తెలిపారు.మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రభుత్వం తలపెట్టిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవంతో వేడుకలు ముగించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం సాధించిన విజయాలు, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలందరికీ తెలిసే విధంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో చేపట్టిన అనేక పథకాలు విజయవంతంగా అమలు చేయడంతో దేశం దృష్టిని ఆకర్షిస్తున్నామని, ఎన్నో రాష్ట్రాలలో మన పథకాలను ఆదర్శంగా తీసుకొని అమలు చేయడం గర్వకారణమని తెలిపారు. 1969లో జరిగిన స్వరాష్ట్ర ఉద్యమంలో తూటాలకు 369 మంది అమరులు ప్రాణత్యాగం చేశారని, 2001లో తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమాన్ని ప్రారంభించి తెలంగాణ ప్రజలందరినీ ఏకం చేసి ఢిల్లీ పీఠాన్ని కదిలించి రాష్ట్రాన్ని సాధించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ అమరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని 2 నిమిషాలు మౌనం పాటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన జిల్లాకు చెందిన అమరుల కుటుంబ సభ్యులను సత్కరించి అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

**కరీంనగర్ జిల్లా :** సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు

**పెద్దపల్లి :** పెద్దపల్లి టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్

మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**రాజన్న సిరిసిల్ల :** వేములవాడ (ఆర్.సి), వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, రుద్రంగి, చందుర్తి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట.

**జగిత్యాల :** జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల

- Friends Digitals, KNR - 7989030554

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076